ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 270

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | బుధవారం 02, ఏప్రిల్ 2025




3

# త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు

## పేదలకు వరం సన్నబియ్యం

## కరీంనగర్ లో ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

త్వరలోనే పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు సమకూరనున్నాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేయడానికి కసరత్తు జరుగుతోందని వివరించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీ లో మంగళవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులకు మంత్రి సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు తమ ప్రభుత్వం అందిస్తున్నదని, ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు. - కరీంనగర్, ఎలగందల్ టైమ్స్



## అంబేద్కర్ స్టేడియానికి నిధులివ్వండి

కేంద్ర మంత్రి మన్సూక్ మాండవీయకు బండి సంజయ్ విజ్ఞప్తి

4



# పానీ పట్టు

## ఎల్ఎండీ చుట్టూ రాజకీయం

## బీఆర్ఎస్, కాంగ్రెస్ మాటల యుద్ధం

### సర్కారుకు గంగుల ఘాటు వార్నింగ్ తిప్పికొట్టిన మంత్రి పొన్నం

**అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తాగునీటి సమస్య ప్రధానాస్త్రంగా మలుచుకున్నాయి. గత, ప్రస్తుత పాలనలో తేడాను ఎత్తిచూపుతూ బీఆర్ఎస్ పార్టీ తీవ్ర విమర్శలు చేయగా.. అధికార పార్టీ నేతలు అంతే ఘాటుగా స్పందించి వాటిని తిప్పికొట్టేందుకు పోటీపడ్డారు. వేసవి ఎండలు ముదరకముందే నగరంలో తాగునీటి సమస్య మొదలైందనే అంశంపై స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సోమవారం స్పందిస్తూ ప్రభుత్వానికి హెచ్చరికలు చేశారు. పై నుంచి నీటిని వదిలి ఎల్ ఎండీ జలాశయాన్ని నింపకపోతే వారం రోజుల్లో ఆందోళన చేయక తప్పదంటూ సర్కారుకు అల్టిమేటం ఇచ్చారు. మూడు రోజుల ముందు బీజేపీ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కూడా మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై విమర్శలు గుప్పించారు కూడా.**

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తాగునీటి అవసరాలకు ప్రధాన వనరులు ఎల్ఎండీ రిజర్వాయర్. ఈ ప్రాజెక్టు నిర్మాణమైన నాటి నుంచి నగర అవసరాలకు సరిపడే తాగునీటిని వివిధ రూపాల్లో సరఫరా జరుగుతోంది. గత ఏడాది వరకు దినం విడిచి దినం నీటి సరఫరా జరగగా.. గత ప్రభుత్వం పెద్ద ఎత్తున కేటాయించిన నిధులను వినియోగించడం ద్వారా ప్రతీ రోజు నీటి సరఫరా మొదలైంది. దీనిని నిరంతర నీటి సరఫరాగా మార్చే దిశగా కూడా ప్రయత్నాలు జరిగాయి. పైలెట్ ప్రాజెక్టుగా ఇటీవలే పనులకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం కూడా జరిపించారు. అయితే ఎల్ఎండీ జలాశయంలో నీటి నిల్వలు గణనీయంగా పడిపోతుండటం నగర తాగునీటి అవసరాలపై ప్రభావం చూపుతోంది. నీటిమట్టం తగ్గుతుండటంతో వారం క్రితమే ఆన్ లైన్ బూస్టర్ల ద్వారా నీటిని పంపింగ్ మొదలుపెట్టారు. మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగియడం...ఎన్నికలు సకాలంలో నిర్వహించలేని పరిస్థితుల్లో స్పెషలాఫీసర్ పాలన కొనసాగుతుండటంతో తాజాగా తాగునీటి సరఫరాను రాజకీయ ఏజెండాగా మారిందని తెలుస్తోంది. గతంలో ఎల్ఎండీకి ఎగువ మిడ్ మానేరు నుంచి నీటిని తరలించి ఎల్ ఎండీలో నీటిమట్టం తగ్గకుండా చర్యలు తీసుకునే వారు. ఒకవైపు పంటపొలాలకు సాగునీరు .. మరోవైపు ప్రజలకు తాగునీటి అవసరాలకు సరిపడేలా కార్యాచరణను రూపొందించుకుంటున్నా కూడా వేసవికాలం రాగానే తాగునీటి సమస్యలు తెరపైకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ అధికార పక్షంపై యుద్ధం ప్రకటించడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఇటీవలే అసెంబ్లీలో కూడా గంగుల కమలాకర్ తన నియోజకవర్గంలో పంటలకు సాగునీరందక ఎండిపోతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. త్వరలో వరుస ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటలయుద్ధం కొనసాగుతుండటం చర్చనీయాంశంగా మారింది.

2







## రెడ్డి యూత్ కార్యవర్గం ఎన్నిక

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ మండలం నగునూరు గ్రామ రెడ్డి యూత్ సంఘ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కస్తూరి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా దామరపల్లి అనిల్ కుమార్ రెడ్డి, కార్యదర్శిగా కుంభం తిరుపతిరెడ్డి, కోశాధికారిగా కస్తూరి మధుకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచు దామరపల్లి దామోదర్ రెడ్డి, మాగం తిరుపతిరెడ్డి, చింతల మోహన్ రెడ్డి, దామిడి అంజిరెడ్డి, రాజిరెడ్డి, జీవన్ రెడ్డి, దామరపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నీరు అందక ఎండుతున్న పంట పొలాలు

**బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి**

**కరీంనగర్ రూరల్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ రూరల్ గ్రామాల్లో, కొత్తపల్లి లో సాగునీరు లేక కోతకు వచ్చిన పంటలు కాపాడుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ, ప్రభుత్వం వెంటనే చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించడానికి చర్యలు చేపట్టి, రైతుల పంటలను కాపాడాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి డిమాండ్ చేశారు. బిజెపి కిసాన్ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్ రూరల్ మండలం, కొత్త పల్లి లో నీళ్లు లేక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నాడి రాజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో ఉన్న డి 93 కాలువ ద్వారా నీరు అందక పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఇట్టి కాలువ ద్వారా ప్రధానంగా చివరి ఆయకట్టు గ్రామాల వరకు పొలాలకు నీరు అందక వందల ఎకరాలు నష్టపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. నీళ్లు లేక పంటను కాపాడుకోవడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డి 93 కాలువకు అందవలసిన నీరు అందని కారణంగా, కాలువ మీద ఆధారపడి పంటలు వేసుకున్న రైతులు, నీరు అందక నష్టాల పాలవుతున్నారని, ప్రస్తుతం ఇక్కడి ప్రాంతంలోని పంట పొలాలు ఎండిపోయే స్థితికి వచ్చాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డి 93 కాలువ కు సాగు నీటిని విడుదల చేసి, రైతులను ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ ఎంపీపీ వాసాల రమేష్, మాజీ బిజెపి పట్టణ అధ్యక్షులు శేఖర్, లక్ష్మారెడ్డి నరసింహారెడ్డి, హరిప్రసాద్, మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంపత్, బోనాల మోహన్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు చిట్కూరు శ్రీనివాస్, వేముల చంద్రశేఖర్, రవి ప్రసాద్ ల తో పాటురైతులు పాల్గొన్నారు.

# పానీ పట్టు

### ఎల్ఎండీ చుట్టూ రాజకీయం
### బీఆర్ఎస్, కాంగ్రెస్ మాటల యుద్ధం
### సర్కారుకు గంగుల ఘాటు వార్నింగ్
### తిప్పికొట్టిన మంత్రి పొన్నం



(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

***అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తాగునీటి సమస్య ప్రధానాస్త్రంగా మలుచుకున్నాయి. గత, ప్రస్తుత పాలనలో తేడాను ఎత్తిచూపుతూ బీఆర్ఎస్ పార్టీ తీవ్ర విమర్శలు చేయగా.. అధికార పార్టీ నేతలు అంతే ఘాటుగా స్పందించి వాటిని తిప్పికొట్టేందుకు పోటీపడ్డారు. వేసవి ఎండలు ముదరకముందే నగరంలో తాగునీటి సమస్య మొదలైందనే అంశంపై స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సోమవారం స్పందిస్తూ ప్రభుత్వానికి హెచ్చరికలు చేశారు. పై నుంచి నీటిని వదిలి ఎల్ ఎండీ జలాశయాన్ని నింపకపోతే వారం రోజుల్లో ఆందోళన చేయక తప్పదంటూ సర్కారుకు అల్టిమేటం ఇచ్చారు. మూడు రోజుల ముందు బీజేపీ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కూడా మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై విమర్శలు గుప్పించారు కూడా.***

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తాగునీటి అవసరాలకు ప్రధాన వనరులు ఎల్ఎండీ రిజర్వాయర్. ఈ ప్రాజెక్టు నిర్మాణమైన నాటి నుంచి నగర అవసరాలకు సరిపడే తాగునీటిని వివిధ రూపాల్లో సరఫరా జరుగుతోంది. గత ఏడాది వరకు దినం విడిచి దినం నీటి సరఫరా జరగగా.. గత ప్రభుత్వం పెద్ద ఎత్తున కేటాయించిన నిధులను వినియోగించడం ద్వారా ప్రతీ రోజు నీటి సరఫరా మొదలైంది. దీనిని నిరంతర నీటి సరఫరాగా మార్చే దిశగా కూడా ప్రయత్నాలు జరిగాయి. పైలెట్ ప్రాజెక్టుగా ఇటీవలే పనులకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం కూ డా జరిపించారు. అయితే ఎల్ఎండీ జలాశయం లో నీటి నిల్వలు గణనీయంగా పడిపోతుండటం నగర తాగునీటి అవసరాలపై ప్రభావం చూపు తోంది. నీటిమట్టం తగ్గుతుండటంతో వారం క్రితమే ఆన్ లైన్ బూస్టర్ల ద్వారా నీటిని పంపింగ్ మొదలుపెట్టారు. మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగియడం...ఎన్నికలు సకాలంలో నిర్వహించలేని పరిస్థితుల్లో స్పెషలాఫీసర్ పాలన కొనసాగుతుండటంతో తాజాగా తాగునీటి సరఫరాను రాజకీయ ఏజెండాగా మారిందని తెలుస్తోంది. గతంలో ఎల్ఎండీకి ఎగువ మిడ్ మానేరు నుంచి నీటిని తరలించి ఎల్ ఎండీలో నీటిమట్టం తగ్గకుండా చర్యలు తీసుకునే వారు. ఒకవైపు పంటపొలాలకు సాగునీరు .. మరోవైపు ప్రజలకు తాగునీటి అవసరాలకు సరిపడేలా కార్యాచరణను రూపొందించుకుంటున్నా కూడా వేసవికాలం రాగానే తాగునీటి సమస్యలు తెరపైకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ అధికార పక్షంపై యుద్ధం ప్రకటించడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఇటీవలే అసెంబ్లీలో కూడా గంగుల కమలాకర్ తన నియోజకవర్గంలో పంటలకు సాగునీరందక ఎండిపోతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. త్వరలో వరుస ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటలయుద్ధం కొనసాగుతుండటం చర్చనీయాంశంగా మారింది.

**ఏ మంత్రో బాధ్యత తీసుకోండి.. గంగుల**

కరీంనగర్ కు నేను మంత్రి .. నేను మంత్రి అని అంటారు కదా.. ఎవరో ఒకరు బాధ్యత తీసుకోండి.. కరీంనగర్ ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. ఎల్ ఎండీ జలాశయాన్ని వెంటనే పై నుంచి నీటిని వదిలి నింపాలని డిమాండ్ చేశారు. ఈ నెల 6వ తేదీ వరకు చూస్తామని...ఎల్ ఎండీ నుంచి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రధానంగా తాగునీటిని అందించాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ఎల్లంపల్లి, మిడ్ మానేరు నుంచి డ్రా చేయాలని సూచించారు. పంటలు ఎలాగూ ఎండగొట్టారని.... కనీసం తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత లేదా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించకపోతే వెంటనే రంగంలోకి దిగి ఎల్ ఎండీ నుంచి విడుదల చేస్తున్న దిగువ ప్రాంతాలకు నీటిని వదలకుండా అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. కాళేశ్వరం మీద కోపంతో ఎల్ ఎండీని ఎండగడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కాళేశ్వరం కట్టారనే కోపంతోనే ఎల్ ఎండీకి నీరు రాకుండా చూసి ప్రజలకు తాగునీరందకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**డోంట్ వర్రీ.. నేనున్నా... మంత్రి పొన్నం హామీ...**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తాగునీటికి ఎటువంటి సమస్య రాదని.. ప్రజలు నిశ్చంతగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం హౌసింగ్ బోర్డు కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొందరు డ్యాంను సందర్శించిన సందర్భాన్ని ప్రస్తావిస్తూ ప్రజలకు హామీ ఇచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిడ్డగా తాగునీటికి ఎటువంటి ఇబ్బంది రాకుండా చూస్తానన్నారు. గత ఏడాది ఎల్ఎండీలో 5 టీఎంసీల నీరు ఉంటే ప్రస్తుతం5.7 టీఎంసీల నీరు ఉందన్నారు. అలాగే మిడ్ మానేరులో గత ఏడాది 8 టీఎంసీల నీరుండగా.. ప్రస్తుతం 8.7 టీఎంసీల నీరు ఉందన్నారు. జూలై 31 వరకు 6.90 టీఎంసీలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఏప్రిల్ 6 వరకు పంటపొలాలకు 2500 క్యూసెక్కుల సాగునీరు వదలుతూ వాటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. దానిని కూడా దురుద్దేశపూర్వకంగా రాజకీయం చేయ వద్దని సూచించారు. చిన్న చిన్న కాలనీల్లో నల్లా నీరు రాకపోతే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఎండ ఎక్కువ కొడితే కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదనే విధంగా విమర్శలు చేస్తున్నారంటూ మండిపడ్డారు.

## రేషన్ బియ్యం అందిస్తుంది కేంద్ర ప్రభుత్వమే..

- **కాంగ్రెస్ ప్రజలను తప్పుదారి పట్టిస్తుంది..**
- **బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** దేశవ్యాప్తంగా ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందని , ప్రస్తుతం రేషన్ షాపుల్లో కిలో బియ్యం కోసం రూ. 40 రూపాయలు ఖర్చు చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం రూ. పది రూపాయలు కలిపి ఏదో ఉద్ధరించినట్టు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని , వాస్తవాలు దాచిపెట్టి ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని బిజెపి కాంటెస్టెంట్ కార్పొరేటర్ తోట సాగర్ విమర్శించారు. మంగళవారం రోజున కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ హౌసింగ్ బోర్డ్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఈ విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారన్నారు. రేషన్ బియ్యం పంపిణీ విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలానే గొప్పలు చెప్పుకుంటూ, ప్రజలను మభ్యపెట్టేప్రయత్నం చేసింద న్నారు. వాస్తవాలు గ్రహించిన ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారన్నారు. రేషన్ బియ్యం పంపిణీలో కిలో బియ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 40 రూపాయలు ఇస్తే , రాష్ట్ర ప్రభుత్వం. పది రూపాయలు మాత్రమే కలిపి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వ మే అంతా తామే ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం, ప్రచారం చేసుకో వడంపై ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. ఈ విషయంలో తప్పుడు ప్రచారాలతో, అవాస్తవాలతో ప్రజలను మోసం చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సరైన సమయంలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. కరోనా కష్టకాలం నుండి నేటి వరకు ఉచిత బియ్యం అందిస్తున్న మోదీ ప్రభుత్వంపై ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని, సన్న బియ్యం విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

# త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు

- పేదలకు వరం సన్నబియ్యం
- కరీంనగర్ లో ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

త్వరలోనే పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు సమకూరనున్నాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేయడానికి కసరత్తు జరుగుతోందని వివరించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీ లో మంగళవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు తమ ప్రభుత్వం అందిస్తున్నదని, ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు.



### 566 రేషన్ షాపుల ద్వారా...

కరీంనగర్ జిల్లాలో 566 రేషన్ షాపుల ద్వారా 2,76,930 రేషన్ కార్డ్ దారులకు, ఎనిమిది లక్షల పదివేల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెల ఒక్కొక్కరికి ఆరు కిలో చొప్పున సన్న బియ్యం అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. కరీంనగర్ జిల్లాలో వానాకాలంలో 72 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం ఉత్పత్తి అయిందని, దీని ద్వారా 34 వేల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. తమ ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం పండించేందుకు రైతులకు ఎకరానికి బోనస్ 500 రూపాయల చొప్పున అందిస్తున్నదని తెలిపారు. రైతులకు దాదాపు 36 కోట్ల రూపాయలు సన్న రకం వరి ధాన్యానికి బోనస్ కింద అందించామని చెప్పారు. పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ సర్కారు ఇలాంటి ఆలోచన చేయకపోవడం శోచనీయ మన్నారు. పేద ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకమైందని ప్రజలంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధనికులు తినే బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనంగా పనిచేస్తుందని తెలిపారు. ఇన్ని రోజులు దొడ్డు బియ్యం అందించిన నేపథ్యంలో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పేదలకు సన్న రకం బియ్యం అందిస్తున్నదని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక రకాలుగా ఆలోచించి ఈ మహత్తరమైన పథకానికి రూపకల్పన చేశారని తెలిపారు. బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకే సన్న రకం బియ్యం పంపిణీని ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. పేద ప్రజలంతా సన్నరకం బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి పలువురూ లబ్ధిదారులకు సన్నారకం బియాన్ని పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, డీఎస్ఓ నర్సింగరావు, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, అర్బన్ బ్యాంకు అసోసియేటెడ్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఆకుల పద్మ ప్రకాష్ నేతి కుంట యాదయ్య, నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆకార భాస్కర్ రెడ్డి, మాచర్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# భూముల అమ్మకాన్ని ఆపాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద, పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం జిల్లా కమిటీగా తీవ్రంగా ఖండిస్తున్నామని, సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హెచ్‌సీయు భూముల రక్షణ కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్ సి యు గేటు ముందు మంగళవారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలన్నారు. కరీంనగర్ జిల్లాలో సిపిఎం పార్టీ నాయకులను, ఎస్ఎఫ్ఐ నాయకులను ఉదయమే నాయకుల ఇళ్లల్లోకి వెళ్లి అక్రమ అరెస్టులు చేశారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. అక్రమ అరెస్టులు, లాఠీలు, తూటాలు ఉద్యమాలను ఆపలేవని గుర్తు చేశారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్మడం తగదన్నారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్న విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించుకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.

## విద్యార్థి నాయకుల నిర్బంధం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కారణాలు చెప్పకుండా విద్యార్థి సంఘాల కార్యక్రమాలు లేనప్పటికీ ముందస్తు అరెస్టు పేరుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబతోపాటు వివిధ విద్యార్థి సంఘ నాయకులను తెల్లవారుజామున హుటాహుటిన నాయకుల ఇళ్లల్లో కార్యాలయాల్లో దగ్గరికి వెళ్లి అదుపులోకి తీసుకొని ప్రివెంట్ అరెస్టు చూపియడం హేయమైన చర్య అని పీడీఎస్‌యు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పాలన నెలకొన్నదని ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన 6 గారంటీలను అమలు చేస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, వాటిని నీటి మీది రాతలుగా చేసి, ఏడవ గ్యారంటీగా రాష్ట్రంలో నిర్బంధాన్ని అమలు చేస్తుంది. నియంత, రాచరిక పాలన అని గత ప్రభుత్వని విమర్శించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వ పాలనని కొనసాగిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగానికి నేటికీ మంత్రికి కేటాయించలేకపోయింది. వేలకోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్‌షిప్ లు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయాలుగా ఉన్నప్పటికీ వాటిని సందర్శించిన నాధుడే లేరు. విద్యార్థులపై దాడులు లాంటి చర్యలకు పూనుకుంటూ అప్రజాస్వామిక పాలనను కొనసాగిస్తున్నారని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసాన్ని నమ్ముకుంది

**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసాన్ని నమ్ముకొని రాష్ట్రంలో పాలన కొనసాగిస్తుందని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావుఅన్నారు. మంగళవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలకు జరిగిన మేలు కంటే అన్యాయమే ఎక్కువ జరిగిందన్నారు. ప్రజా సమస్యలను, హామీలు, వాగ్దానాలు, ఆరుగ్యారెంటీలను పక్కదారి పట్టించి హైడ్రా, మూసి, లఘు చర్ల నేడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను గుంజుకోవడానికి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. భూముల కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం జంతు ఆవాసాలను కూడా విడిచిపెట్టడం లేదని, పర్యావరణ సంరక్షణ మూసి ప్రక్షాళన పేరుతో పేద ప్రజల ఇళ్లను కూల్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. విధ్వంసమే కాంగ్రెస్ నినాదంగా మారిందని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# దమ్ముంటే రేషన్ బియ్యంలో రాష్ట్ర వాటా ఎంతో చెప్పాలి...

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రేషన్ పంపిణీ విషయంలో వాస్తవాలను దాచిపెట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని,కేంద్ర ప్రభుత్వం కిలో బియ్యం కోసం రూ.40ఖర్చు చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం పది రూపాయలు కలిపి, తామే సన్నబియ్యం అందిస్తున్నట్టు గొప్పలు చెప్పుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి, నేతలకు సిగ్గుండాలని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దమ్ముంటే రేషన్ బియ్యంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంతో చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా లభించే బియ్యం రూ.10000 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో సరఫరా చేస్తున్నవేనన్నారు. రైతుల నుండి సేకరించే బియ్యానికి, సంచులకి, సంచులను కుట్టే తాడుకి, రవాణా కి, కూలీలకీ కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందన్నారు. ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీ తో సహా కేంద్రమే భరిస్తుందన్నారు.అలాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తామే సన్న బియ్యం పంపిణి చేస్తున్నట్టు సోకులు పడుతు, ఏదో ఉద్దరించినట్టు, సాధించినట్టు గొప్పలు చెప్పుకోవడానికి సిగ్గుండాలన్నారు. కరోనాకాలం నుండి నేటి వరకు ప్రజలందరికీ మోడీ ప్రభుత్వం ఉచిత రేషన్ బియ్యం అందించి అండగా నిలుస్తుందన్నారు. ప్రజలకు రేషన్ బియ్యం అందించేది కేంద్రం అయితే, రాష్ట్రం సోకులు పడుతుందన్నారు.



## వ్యాయామ ఉపాధ్యాయ కార్యవర్గాన్ని అభినందించిన నరేందర్ రెడ్డి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** వ్యాయమ ఉపాధ్యాయ వృత్తి చాలా విశిష్టమైనదని, విద్యార్థుల మనోవికాసానికి ఎంతో తోడ్పాటునందిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో కరీంనగర్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గ అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వ్యాయామ ఉపాధ్యాయుల యొక్క పాత్ర ఎనలేనిదని మరియు వారి ద్వారా సమాజంలో క్రీడాభివృద్ధి జరుగుతుందని చెప్ప డంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. ముఖ్యం గా విద్యార్థులను వివిధ రంగాలలో విజేతలుగా తీర్చిది ద్దడానికి వారు చేసే అటువంటి కృషి చాలా ప్రశంసనీ యమైనదని కొనియాడుతూ వారికి అన్ని రకాలుగా వనరులను కల్పించి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలని చెప్పారు. ఈ సందర్భంగా వారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బాబు శ్రీనివాస్, కార్యదర్శి ఆడేపు శ్రీనివాస్ లను ఆత్మీయంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమా విద్య ఉపాధ్యాయులు గిన్నె లక్ష్మణ్, నరసయ్య, బన్సీలాల్ , పోతన శ్రీనివాస్, వీరన్న, ఎస్. రమేష్, హరికిషన్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికై తమవంతు చేయూత అందిస్తామని మరియు అల్ఫోర్స్ విద్యా సంస్థల లాంటి వారి ప్రోత్సాహంతో కరీంనగర్ జిల్లా క్రీడా రంగానికి వన్నె తెస్తామని చెప్పారు.



## ఆలయ నిర్మాణానికి విరాళం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** సమాజ శ్రేయస్సు కోరే వారికి సమాజంలో అత్యుత్తమ స్థానం లభిస్తుందని, సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం ద్వారా ఎంతో తృప్తినిస్తుందని విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవ స్థాపకులు అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో శ్రీ లక్ష్మి ఆలయ అభివృద్ధి కమిటీ వారిచే ఏర్పాటు చేయబడినటువంటి ప్రత్యేక సమావేశానికి ఆత్మీయ అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాలు నిర్మించడం వలన సమాజం లో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని ప్రజలందరూ శాంతియుత జీవనాన్ని కొనసాగించేందుకు అవకాశం ఉంటుందని వారు చెప్పారు. లక్ష్మీపూర్ లో శ్రీ లక్ష్మి దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్మింపబడుతున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి రూ.1,01,116/- విరాళం ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బుర్ర శరత్ బాబు, కోశాధికారి సిహెచ్. జితేందర్రావు, ప్రసాద్, కిరణ్ రవీందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ అంబేద్కర్ స్టేడియానికి నిధులివ్వండి

- సింథటిక్ ట్రాక్‌లను ఏర్పాటు చేయండి
- ఓపెన్ గ్యాలరీలకు రక్షణ ఏర్పాట్లు కల్పించండి
- కేంద్ర మంత్రి మన్సూక్ మాండవీయకు బండి సంజయ్ విజప్తి
- మాజీ మేయర్ సునీల్ రావు, శాతవాహన వర్శిటీ వీసీతో కలిసి కేంద్ర మంత్రిని కలిసి సంజయ్



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఖేలో ఇండియా పథకంలో భాగంగా కరీంనగర్ జిల్లాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో క్రీడా సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర కార్మిక, ఉపాధి, క్రీడా వ్యవహారాల శాఖ మంత్రి మన్సూక్ మాండవీయను కోరారు. మంగళవారం ఉదయం ఇదే అంశంపై ఢిల్లీకి విచ్చేసిన కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, శాతవాహన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ లతో కలిసి బండి సంజయ్ కేంద్ర మంత్రి మాండవీయను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ "తెలంగాణలోని అత్యంత పెద్ద నగరాలలో ఒకటైన కరీంనగర్ విద్య, క్రీడల్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. అందులో భాగంగా కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్, వైద్య కళాశాలలతోపాటు ఇతర విద్యాసంస్థలున్నాయి. ముఖ్యంగా క్రీడల్లో కరీంనగర్ ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. అర్జున అవార్డు గ్రహీత మడాసు శ్రీనివాసరావు కరీంనగర్‌కు చెందినవారే. దీనిని దృష్టిలో ఉంచుకుని ఖేలో ఇండియా లేదా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర పథకాల ద్వారా కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేయాలి."అని కోరారు. ఈ సందర్భంగా సునీల్ రావుతో కలిసి అంబేద్కర్ స్టేడియంలోని క్రీడా సదుపాయాలను వివరించారు. "1986లో 22.20 ఎకరాల భూమి బహుళ ప్రయోజన ఈ క్రీడా స్టేడియం కోసం కేటాయించారు. 1998-2000 మధ్య ఎంపీ లాడ్స్, సింగరేణి కాలరీస్, ఎన్టీపీసీ, ఇతర ప్రైవేట్ సంస్థల సహకారంతో లెవెలింగ్, గ్యాలరీలు, 8-లేన్ 400 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్ వంటి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. అయితే రోజురోజుకూ అథ్లెట్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత మట్టి ట్రాక్ కారణంగా అనేక మంది గాయాల బారిన పడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అంబేద్కర్ స్టేడియం అభివృద్ధిలో భాగంగా " 8-లేన్ సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ వల్ల మట్టి ట్రాక్ స్థానంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేయండి. అట్లాగే అథ్లెట్లు రాత్రి వేళల్లో కూడా సాధన చేసేందుకు ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేయాలి. దీంతోపాటు పోటీలు జరుగుతున్నప్పుడు ప్రస్తుత ఓపెన్ గ్యాలరీ(10)ల్లో క్రీడాకారులు, ప్రేక్షకులకు రక్షణ లేకుండా ఇబ్బంది కలిగిస్తున్నందున గ్యాలరీలపై తగిన (కెనోపీ) ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలి."అని కోరారు. తద్వారా కరీంనగర్ అథ్లెట్లు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ చేసి దేశానికి గౌరవం తీసుకురావడానికి అనేక అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

శాతవాహన వర్శిటీకి 'లా కాలేజీ'ని మంజూరు చేయండి

కరీంనగర్ లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో లా కాలేజీ (న్యాయ కళాశాల) అనుమతి ఇవ్వాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కోరారు. శాతవాహన వర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావులతో కలిసి బండి సంజయ్ ఈరోజు మధ్యాహ్నం ఢిల్లీలో కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ లో అరగంటకుపైగా కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు. శాతవాహన వర్శిటీ పరిధిలో వచ్చే విద్యా సంవత్సరానికిగాను 120 మందితో (రెండు సెక్షన్లతో కలిపి) లా కాలేజీని నడిపేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వానికి గతంలో విజప్తి చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వర్చువల్ ద్వారా తనిఖీ నిర్వహించిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వివరణలతో కూడిన నివేదిక కోరిందని పేర్కొన్నారు. బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు వివరణాత్మక నివేదికను పంపామని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని మూడేళ్ల లా కోర్సుకు అనుమతి ఇవ్వాలని విజప్తి చేశారు. బండి సంజయ్ వినతికి సానుకూలంగా స్పందించిన అర్జున్ మేఘ్వాల్ అందుకు అనుగుణంగా శాతవాహన వర్శిటీకి అనుబంధంగా సాధ్యమైనంత తొందర్లో లా కాలేజీకి అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. అట్లాగే రాబోయే విద్యా సంవత్సరం(2025-26) నుండే లా కాలేజీ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి ఆదేశించారు.

## కరీంనగర్ త్రీ టౌన్ పోలీసుస్టేషన్ తనిఖీ



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని త్రీ టౌన్, మానకొండూరు పోలీస్ స్టేషన్లను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మానకొండూరు పోలీసు స్టేషన్ పరిధిలో గల అన్నీ గ్రామాలను సెక్టార్లుగా, సబ్ సెక్టార్లుగా విభజించి వాటికి గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి మరియు మానకొండూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## బూత్ అధ్యక్షుడిని సన్మానించిన బిజెపి నాయకులు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** 57వ డివిజన్ చైతన్యపురి 370 బూత్ అధ్యక్షునిగా పనిచేస్తున్న జిల్లా ఉత్తమ బూత్ అధ్యక్షులు ఈ రెడ్డి తిరుమల్ రెడ్డి ని జన్మదినం సందర్భంగా బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, కర్ర ప్రభాకర్ రెడ్డి, అబ్బిడి మాధవరెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జ్ న్యాలా కొండ ప్రసన్న రెడ్డి, భూత్ అధ్యక్షులు బండ రాకేష్, ఓదెల చందర్ తిరుమల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.



# గంగులా.. ప్రజలను తప్పుదోవ పట్టిచ్చే ప్రయత్నం మానుకో

- మానేర్ డ్యాంలో జూలై నెల వరకు సరిపోయేంత నీరు ఉంచుతాం
- దొడ్డు బియ్యం రీసైకిల్ చేసి బిఆర్ఎస్ నాయకులు కోట్లు సంపాదించిండ్రు
- పేద ప్రజలకు సన్నబియ్యం ఇవ్వడాన్ని ప్రతి పక్షాలు జీర్ణించుకుంటలేవు
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** గతంలో మానేర్ డ్యామ్ డెడ్ స్టోరేజ్ కు వచ్చినప్పుడు మేము ధర్నాలు చేస్తే మంత్రిగా ఉండి పట్టించుకోని గంగుల కమలాకర్ ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న 5.7 టిఎంసి నీటితో కలిపి ఈ నెల 15 తారీఖు వరకు 6.5 టిఎంసి వరకు నిల్వ ఉంటుందని తెలిపారు.మిడ్ మానేరు నుండి సరిపోయేంత నీటిని లోయర్ మానేరు డ్యామ్ కు తరలిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.జూలై నెల వరకు కరీంనగర్ కార్పొరేషన్ త్రాగు నీటికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే గంగులకు అన్నీ తెలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకం తీసుకరావడాన్ని ప్రతి పక్షాలు తట్టుకోలేకపోతున్నాయని గతంలో దొడ్డు బియ్యం రీసైక్లింగ్ చేసి బిఆర్ఎస్ నాయకులు కోట్ల రూపాయలు సంపాదించారని నరేందర్ రెడ్డి ఆరోపించారు.ఈ విలేఖరుల సమావేశంలో దన్న సింగ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జిడి రమేష్, దండి రవీందర్,కీర్తి కుమార్,ఆస్తాపురం రమేష్, జూపాక సుదర్శన్,ఉప్పరి అజయ్,సాయిరాం, మాసుం ఖాన్, బషీర్,ఇమామ్, ఆంజనేయులు,యనమల మంజుల, హనీఫ్, మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడి వెంకట్ రెడ్డి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

**చర్లభూత్కూరులో సన్న బియ్యం పంపిణీ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ రూరల్ మండలం చర్లభూత్కూర్ గ్రామంలో ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధనవంతుడు పేదవాడు ఒకే రకమైన భోజనం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.గతంలో దొడ్డు బియ్యం రీసైక్లింగ్ చేసి బిఆర్ఎస్ నాయకులు కోట్లు దండుకున్నారని నరేందర్ రెడ్డి విమర్శించారు.ఇచ్చిన హామీలు నెరవేర్చుతూ పేదలకు పట్టెడన్నం పెట్టాలని ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని నరేందర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి,కాంరెడ్డి రాంరెడ్డి,నరేష్ రెడ్డి,నారాయణ గౌడ్,ఆర్ఐ లు కనుకరాజ్,వాస్తవిక్ గౌడ్, తిరుపతి గౌడ్, గంగయ్య గౌడ్,ప్రశాంత్ రెడ్డి,డీలర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యంలో రాష్ట్ర వాటా ఎంత?

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి డిమాండ్**



**శంకరపట్నం, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్ర ప్రభుత్వం సన్నబియమిస్తుందని రేషన్ షాపుల వద్దకు వెళ్ళి గొప్పలకు పోయి డబ్బా కొట్టుకుంటున్న కాంగ్రెస్ నాయకులు దమ్ముంటే అట్టి సన్నబియ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు భరిస్తుందో కూడా ప్రజలకు చెప్పాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి పత్రికా ముఖంగా మంగళవారం డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఇస్తున్న ఆరు కిలోల బియ్యం లో ఐదు కిలోల బియ్యం ఖర్చు కేంద్ర ప్రభుత్వమే ఒక కిలోకు 40 రూపాయలు చొప్పున భరిస్తూ దేశంలోని పేద ప్రజల ఆకలి తీర్చేందుకు కరోణా సమయం నుండి ఒక వ్యక్తికి 5 కిలోల చొప్పున ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తుందని, కేవలం ఒక కిలో బియ్యం మాత్రమే ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వారి నాయకులు ఈరోజు రేషన్ షాపుల వద్ద కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సంబరాలు జరపడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. రేషన్ బియ్యం లో రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంతో కేంద్ర ప్రభుత్వ వాటా ఎంతో చర్చించుటకు కాంగ్రెస్ సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. అబద్దాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అదే అబద్ధాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తుందనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని, కాంగ్రెస్ నాయకుల ఆగడాలపై ప్రజలు తిరుగబడె రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన జోస్యం చెప్పారు. రేషన్ షాపుల వద్ద రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వ పెద్దల ఫోటోలు కూడా ఏర్పాటు చేయాలని లేకుంటే తామే ఏర్పాటు చేస్తామని ఆయన హెచ్చరించారు.




## ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** హెచ్ సి యూ భూముల వేలం వేయడాన్నీ వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ , నగర అధ్యక్షుడు బొంకురి మోహన్ ఆధ్వర్యంలో శాతవాహన విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ బీఆర్ఎస్వి ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ , నగర అధ్యక్షుడు బొంకూర్ మోహన్ గార్లు మాట్లాడుతూ ప్రఖ్యాత కలిగిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయడాన్ని వెంటనే రద్దు చెయ్యాలి విశ్వవిద్యాలయాల భూముల జోలికి వస్తే భారత రాష్ట్ర సమితి విద్యార్థి నాయకులుగా చూస్తూ ఊరుకోమని ఎక్కడికక్కడ కాంగ్రెస్ మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని రోడ్లమీద తిరగనియ్యమని హెచ్చరించడం జరిగింది. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని విరమించుకోలేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలలో పెద్ద ఎత్తున భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారదాసు వసంతరావు, వోడ్నాల రాజు, ఎస్ఆర్ఆర్ కళాశాల అధ్యక్షుడు నాయిని అన్వేష్, సీనియర్ నాయకులు బోడా ఆంజనేయులు, మామిడిపల్లి సాయి, శనిగరం సతీష్ , సయ్యద్ సోహెల్, బద్దం ప్రవీణ్ రెడ్డి, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్రమోడీ ఫోటో పెట్టకుంటే ఆందోళనలు చేపడతాం

**భీమదేవరపల్లి మండల శాఖ నేతలు**

**భీమదేవరపల్లి, ఎలగందల్ టైమ్స్:** భీమదేవరపల్లి మండలంలోని అన్ని రేషన్ డీలర్ల దుకాణాల వద్దా ప్రధాని మోదీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయకపోతే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మండల శాఖ అధ్యక్షులు శ్రీరామోజీ శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక రేషన్ డీలర్ షాప్ వద్ద ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వింత రాజకీయం చేస్తుందని, మోడీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా ఉచితంగా బియ్యం ఇస్తుంటే రేషన్ డీలర్ దుకాణం వద్ద మోడీ ఫోటో పెట్టకపోవడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృధ్విరాజ్ గౌడ్. సీనియర్ నాయకులు దొంగల కొమరయ్య. ప్రధాన కార్యదర్శి గుండెల్ని సదానందం,మండల ఉపాధ్యక్షులు దొంగల వేణు, ఓబీసీ ముర్చా అధ్యక్షులు దొంగల రాణా ప్రతాప్, శక్తి కేంద్రం ఇన్చార్జులు బైరి సదానందం, శనిగరపు ఐలయ్య, కాలేరు వికాస్, బొల్లంపల్లి శ్యామ్, బొజ్జపురి పృథ్వీరాజ్, కత్తుల విజయ్, పట్ల అఖిల్ తదితరుల పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల, కళాశాలను బలోపేతం చేయాలి



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రభుత్వ పాఠశాల లను, కళాశాలలను అభివృద్ధి చేయవలసిన బాధ్య త రాష్ట్ర ప్రభుత్వంపై ఎంతైనా ఉందని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ అన్నారు. రాష్ట్ర శాసనసభలో విద్యపై చాలా లోతుగా చర్చ జరగడం హర్షనీయమన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్య రంగాన్ని తయారు చేయాల్సిన అవసరం ఈ ప్రభుత్వాలపై ఉందన్నారు. టై, బెల్టు, షూ ,ఐడి కార్డులు ప్రభుత్వ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు అందజేయాలన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహా అసెంబ్లీలో మాట్లాడినట్టుగా పేరెంట్స్ ఎక్కువగా టై, బెల్ట్ , షూ, ఐడి కార్డుల మోజులో పడుతూ ప్రైవేటు వైపు పరుగులు తీస్తున్నారని అనడం నిజమన్నారు. ప్రభుత్వ పాఠశాల ,కళాశాలలో విద్య ప్రమాణాలు పెంచి, మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాల కళాశాలను మెరుగుపరచాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పటిష్టమైన ప్రణాళికతో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలన్నారు.




## హక్కులు హరిస్తున్న కాంగ్రెస్

**ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ**


**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వేస్తున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శాతవాహన యూనివర్సిటీ ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్, జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారు. కార్పోరేట్ శక్తులకు భూములను అమ్మిన రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. భూములను అమ్మేందుకు అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టింది. జెసిబిలను అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసింది. ఎస్ఎఫ్ఐ నాయకులు  ఎర్రం నవీన్ ను అక్రమంగా అరెస్టు చేసి అర్ధరాత్రి వరకు ఏక్కడ ఉన్నాడో  చెప్పకుండా, ఫోన్ లాక్కోని అర్ధరాత్రి హింసించి రిమాండ్ చేశారు. ఇంత దుర్మార్గపు చర్యకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుంది. కనీసం నిరసనను కూడా తట్టుకోలేని ప్రభుత్వం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం అత్యంత దుర్మార్గపు చర్య అని ఎస్ఎఫ్ఐ భావిస్తోంది. తక్షణమే రిమాండ్ చేసిన వారిపై కేసులు ఎత్తివేయాలని, అక్రమంగా పోలీసు బలగాలను దింపి యూనివర్శిటీలలో విద్యార్థుల కు భయభ్రాంతులకు గురిచేస్తోంది. తక్షణమే పోలీసు బలగాలను వెనక్కి పిలవాలని డిమాండ్ చేస్తోంది. తక్షణమే అరెస్ట్ అయిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొగేశ్వర్, నాయకులు సందేశ్, భారత్, కళ్యాణ్, శివ, మహేష్, దత్తు, వసంత్, కిరణ్, దీక్షిత్, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన పండుగలా సన్న బియ్యం పంపిణీ

**హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**



**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గ్రామాల్లో పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయి. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతోపాటు సుందరగిరి, ఇందుర్తి, నవాబుపేట తదితర గ్రామాల్లో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి తహసిల్దార్ ముద్దసాని రమేష్ లు కొబ్బరికాయలు కొట్టి,రిబ్బన్ కట్ చేసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ధనవంతులు తినే సన్నబియాన్ని పేదవారు తినాలనే మహోన్నత లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు ప్రారంభించిందని తెలిపారు.పేదలకు సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో నిరంతరం పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ నాయకులు,పేద ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు సన్నబియ్యాన్ని రేషన్ షాప్ నుండి తీసుకెళ్లి తినాలని పిలుపునిచ్చారు.రేషన్ షాపుల్లో డీలర్లు సమయపాలన పాటిస్తూ రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలని,ఎవరికి కూడా దొడ్డు బియ్యం పంపిణీ చేయకూడదని,రేషన్ దారులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని తహసిల్దార్ రమేష్ డీలర్లకు సూచించారు.ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొడిగె పరశురాములు,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,చింతపుల నరేందర్ పటేల్,ఎనగందుల లక్ష్మణ్,వంగ కనకయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు శ్రీమూర్తి రమేష్,ప్రవీణ్,మాజీ ఉపసర్పంచ్ జీల సంపత్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అందె సురేష్,మహమ్మద్ బాబు మియా,బండోజు రాజేందర్, పోటు మల్లారెడ్డి,జిల్లెల్ల రమేష్, గందె రాజయ్య, కక్కెర్ల వెంకటేశం గౌడ్,జీల శ్రీకాంత్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.





## ఆహ్లాదం కోసం మల్టీపర్పస్ స్కూల్ పార్కు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** స్మార్ట్ సిటీ నిధులతో అప్పటి ఎంపీ వినోద్ కుమార్ తాను ఆలోచన చేసి సర్కస్ గ్రౌండ్  పార్కును అద్భుతంగా తీర్చిదిద్దామన్నారు. దానిలో భాగంగానే ప్రజలు ఆహ్లాదమైన  వాతావరణం గడిపే విధంగా ఈ పార్కు తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రజలకు మంచి వాతావరణ అందించాలనే ఉద్దేశంతోనే మానేరు ప్రాజెక్టు కూడా చేపట్టామన్నారు. ఆ ప్రాజెక్టులో  అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అనేక వివిధ అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టాలని ఆలోచన చేశామన్నారు. రాష్ట్ర కానీ ఇప్పటి ప్రభుత్వం తాము చేపట్టిన ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయడం లేదన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాజెక్టులను పార్కులను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వంతో పోరాడి నిధుల మంజూరు కు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బస్ శమీ, మాజీ కార్పొరేటర్లు ఎడ్ల సరిత- అశోక్,  గంది మహేష్ దిండిగాల మహేష్, నాంపల్లి శ్రీనివాస్, కచ్చు రవి, ఆలీ, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

